https://vijayamdaily.com

# విజయం

అక్షర సమరానికి నాంది..

ఖమ్మం
భద్రాద్రి
కొత్తగూడెం

పేజీలు : 12 గురువారం సెప్టెంబర్ 14-2023 https://vijayamdaily.com







# ఎన్నో ఏండ్ల కల

- ప్రారంభోత్సవానికి సిద్ధమైన మెడికల్ కళాశాల
- మంత్రులు హరీష్ రావు, అజయ్ చేతుల మీదగా ప్రారంభం
- ఏర్పాట్లు పూర్తి చేసిన అధికారులు
- దగ్గరుండి ఏర్పాట్లు చూస్తున్న జిల్లా కలెక్టర్



ఖమ్మం, సెప్టెంబర్ 13(విజయంన్యూస్): ఖమ్మం ప్రభుత్వ వైద్య కళాశాల ప్రారంభోత్సవానికి సర్వం సిద్ధం అయింది. పాత కలెక్టరేట్, రోడ్డు భవనాల శాఖ కార్యాలయం కలుపుకొని 8 ఎకరాల్లో వైద్య కళాశాల ఏర్పాట్లు పూర్తయ్యాయి. గురువారం రాష్ట్ర వైద్య, ఆరోగ్య, ఆర్థిక శాఖల మంత్రి తన్నీరు హరీష్ రావు వైద్య కళాశాలను ప్రారంభించనున్నారు.

3లో..






## ఉత్తమ పంచాయతీగా

# రేగుల చెలక..!

- రాష్ట్ర స్థాయి అవార్డుకు ఎంపిక
- 15 గ్రామ పంచాయతీలకు జిల్లా స్థాయి అవార్డులకు ఎంపిక
- సర్పంచ్, కార్యదర్శులను సన్మానించి అభినందించిన కలెక్టర్

3లో..





## నేడు ఖమ్మానికి

# హరీష్ రావు..



- ప్రభుత్వ వైద్యకళాశాలను ప్రారంభించనున్న మంత్రులు హరీష్ రావు, పువ్వాడ అజయ్
- వైద్య రంగానికి హబ్‌గా నిలువనున్న ఖమ్మం.
- పాత కలెక్టరేట్, ఆర్అండ్ బీ కార్యాలయం కలుపుకొని 8 ఎకరాల్లో వైద్య కళాశాల ఏర్పాట్లు పూర్తి
- మమత కళాశాల రజతోత్సవంకు హాజరు

2లో..



# నేడు ఖమ్మానికి హరీష్ రావు

**(ఖమ్మం ప్రతినిధి-విజయం న్యూస్)**

రాష్ట్ర వైద్యఆరోగ్య, అర్థిక శాఖల మంత్రి తన్నీరు హరీష్ రావు గురువారం ఖమ్మం జిల్లాలో పర్యటించనున్నారు. రాష్ట్ర రవాణాశాఖ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ తో కలిసి పలు అభివద్ది కార్యక్రమాలను ప్రారంభించడంతో పాటు పలు భవనాలకు శంకుస్థాపన చేయనున్నారు. అందుకు గాను జిల్లా ఉన్నతాధికారులు భారీగ ఏర్పాట్లు చేశారు.ఇద్దరు మంత్రులు పర్యటన సందర్భంగా పోలీసు భారీ బందోబస్తును నిర్వహించారు. పూర్తి వివరాల్లోకి వెళ్తే..ఖమ్మం ప్రభుత్వ వైద్య కళాశాల ప్రారంభోత్సవానికి సర్వం సిద్ధం అయింది. పాత కలెక్టరేట్, రోడ్డు భవనాల శాఖ కార్యాలయం కలుపుకొని 8 ఎకరాల్లో వైద్య కళాశాల ఏర్పాట్లు పూర్తయ్యాయి. గురువారం రాష్ట్ర వైద్య, ఆరోగ్య, ఆర్థిక శాఖల మంత్రి తన్నీరు హరీష్ రావు, రవాణా శాఖ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ వైద్య కళాశాలను ప్రారంభించనున్నారు. కాళోజీ నారాయణరావు హెల్త్ యూనివర్సిటీ ఆధ్వర్యంలో 2023-24 విద్యా సంవత్సరం నుంచి నేషనల్ మెడికల్ కమిషన్ చట్టం ప్రకారం అనుమతి లభించిన దరిమిలా తరగతుల నిర్వహణకు సిద్ధంగా ఉంది. ఈ విద్యా సంవత్సరం నుండి 100 సీట్లతో తరగతులు ప్రారంభం కానున్నాయి. అడ్మిషన్ల ప్రక్రియ పూర్తయింది. పాత కలెక్టరేట్ భవనాన్ని రెన్నోవేషన్ చేపట్టి, రూ.8.5 కోట్లతో పరిపాలన, లైబ్రరీ, పరీక్షలు, టీచింగ్ హాళ్లు గా, పాత పౌరసరఫరాల కార్యాలయం, ఇవిఎం గోడౌన్ ను మ్యూజియం, బయో కెమిస్ట్రీ, క్లినికల్ ఫిజియాలజీ, హేమటాలజీ, అంఫిబియా ల్యాబ్ లు, డిసిక్షన్ హాల్, లెక్చర్ హాళ్లు, పాత గిరిజనాభివృద్ధి అధికారి కార్యాలయంలో బయో కెమిస్ట్రీ, అనాటమి శాఖల అధికారులు, సిబ్బంది కార్యాలయం, పాత రోడ్డు భవనాల శాఖ కార్యాలయంలో బాలికల హాస్టళ్లుగా తీర్చిదిద్దారు. ల్యాబ్ లకు సంబంధించి పరికరాలు, కళాశాలకు సంబంధించి ఫర్నీచర్, కంప్యూటర్ సామాగ్రి అంతా ఏర్పాటు పూర్తయింది. అంతర్గత రహదారుల నిర్మాణం పూర్తయింది. ప్రభుత్వ వైద్య కళాశాల కు ప్రభుత్వం 6 గురు ప్రొఫెసర్లు, 5 గురు అసోసియేట్ ప్రొఫెసర్లు, 27 మంది అసిస్టెంట్ ప్రొఫెసర్లను కేటాయించగా, వారందరూ విధులకు రిపోర్ట్ చేశారు. ఇప్పటికే కళాశాల నిర్మాణం కొరకు రాష్ట్ర ప్రభుత్వం సుమారు రూ.166కోట్లను మంజూరు చేసింది. ఖమ్మం ఆసుపత్రిలో ఉన్న అధునాతన పరికరాలు, సౌకర్యాల నేపథ్యంలో ఉమ్మడి జిల్లాతో పాటు పొరుగున ఉన్న మహబూబాబాద్, సూర్యాపేట, ఆంధ్రప్రదేశ్ లోని సరిహద్దు జిల్లాల నుంచి కూడా వైద్యం కోసం రోగులు వస్తున్నారని, దీంతో ఖమ్మం మెరుగైన వైద్యానికి కేంద్రంగా ఇప్పటికే గుర్తింపు పొందిందని, వైద్య కళాశాల ప్రారంభం కానున్న నేపథ్యంలో రానున్న రోజుల్లో ఖమ్మం వైద్య రంగానికి హబ్ గా నిలువనుంది.

### నేడు మమత కళాశాల రజతోత్సవం

ఖమ్మం నగరంలో మమత కళాశాలను స్థాపించి నేటికి 25 ఏళ్లు పూర్తి చేసుకోబోతున్న తరుణంలో పువ్వాడ ఎడ్యూకేషన్ సొసైటీ వ్యవస్థాపకులు, మాజీ ఎమ్మెల్యే, ఎమ్మెల్సీ పువ్వాడ నాగేశ్వరరావు ఆధ్వర్యంలో రజతోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించేందుకు ఏర్పాట్లు చేశారు. అలాగే పువ్వాడ నాగేశ్వరరావు పుట్టిన రోజు వేడుకలను కూడా ఘనంగా జరుపుకునేందుకు ఏర్పాట్లు చేశారు. ఈ కార్యక్రమానికి రాష్ట్ర వైద్యఆరోగ్య, అర్థిక శాఖల మంత్రి తన్నీరు హరీష్ రావు ముఖ్యఅతిథిగా హాజరై కార్యక్రమాన్ని ప్రారంభించనున్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర రవాణాశాఖ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ హోస్ట్ గా పనిచేయనున్నారు. ముఖ్యఅతిథులుగా పార్లమెంటరీ పార్టీ నేత నామ నాగేశ్వరరావు, రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర, పార్థసారథిరెడ్డి, ఎమ్మెల్సీ పల్లా రాజేశ్వరర్ రెడ్డి, తాతామధుసూదన్, ఎమ్మెల్యేలు వనమా వెంకటేశ్వరరావు, సండ్ర వెంకటవీరయ్య, రేగా కాంతారావు, కందాళ ఉపేందర్ రెడ్డి, రాములు నాయక్, హరిప్రియనాయక్, మెచ్చా నాగేశ్వరరావు జిల్లా పరిషత్ చైర్మన్ లింగాల కమల్ రాజు, విత్తనాభివద్ది సంస్థ చైర్మన్ కొండబాల కోటేశ్వరరావు, ఖమ్మం నగర మేయర్ పూనకొల్లు నీరజ, డీసీసీబీ చైర్మన్ కూరాకులనాగభూషణం, సుడా చైర్మన్ బచ్చు విజయ్ కుమార్ హాజరవున్నారు.

# దేశాన్ని తాకట్టు పెట్టిన ప్రధాని మోడీ..

## ఇచ్చిన మాట నిలబెట్టుకోకుండా ద్రోహం చేసిన ముఖ్యమంత్రి కేసీఆర్..

## అంగన్వాడీ సమ్మెకు సిపిఎం సంపూర్ణ మద్దతు

## సిపిఎం ఖమ్మం జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరావు

**ఖమ్మం, సెప్టెంబర్ 13(విజయంన్యూస్):-**

సీపీఎం ఖమ్మం జిల్లా పార్టీ ఆఫీసులో జరిగిన జిల్లా సెంటర్ శాఖల కార్యదర్శుల ముఖ్యుల సమావేశం సిపిఎం రాష్ట్ర నాయకులు యం.సుబ్బారావు అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశంలో సిపిఎం జిల్లా కార్యదర్శి నున్నా మాట్లాడుతూ కేంద్రంలో పరిపాలిస్తున్న బిజెపి ప్రభుత్వం ప్రధానమంత్రి మోడీ ప్రభుత్వ రంగ సంస్థలను కార్పొరేట్ శక్తులకు కట్టబెట్టుతూ దేశ సంపదను ఆదాని అంబానీలకి కారు చౌకగా అప్పజెప్తున్నాడు. సంవత్సరానికి రెండు కోట్ల ఉద్యోగాలు ఇస్తానని నిరుద్యోగ విద్యావంతులను మోసం చేశాడు. మోడీ హయాంలో దేశంలో 100 లక్షల కోట్ల రూపాయల అప్పు చేసి ప్రైవేటు వ్యక్తుల వ్యాపారాలకి సహకరించాడు. నిత్యావసరాల ధరలు ఆకాశానికి అంటే విధంగా పెంచాడు. 50 నుండి 200 శాతం ధరలు పెరిగాయి. దేశంలో నిరుద్యోగం 10 శాతం పెరిగింది. ఇటీవల కాలంలో కోటి 50 లక్షలు ఉద్యోగాలు కోల్పోవడం జరిగింది. ప్రభుత్వ రంగ సంస్థల్లో దేశవ్యాప్తంగా కోట్లాది ఉద్యోగాల అవకాశాలు ఉన్న వాటిని నింపడం లేదు. ప్రధాని మోడీ, కేంద్ర ప్రభుత్వం కార్పొరేట్ శక్తులకి ఊడిగం చేస్తూ ప్రత్యక్ష పన్నును 20 నుండి 25 శాతం మాత్రమే విధిస్తున్నాడు. అనేక దేశాల్లో కార్పొరేట్ శక్తులపై 35 శాతం పన్ను ఉంటుందని, మరొకవైపు ప్రజలపై పరోక్ష పన్నును 39 శాతం నుండి 42.74 శాతానికి పెంచారు. ఇంత దుర్మార్గంగా వ్యవహరిస్తున్న కేంద్ర ప్రభుత్వ విధానాలకు వ్యతిరేకంగా ప్రజలందరూ ఐక్యంగా పోరాడాలని తెలిపారు. రాష్ట్రంలో ఐసిడిఎస్ ద్వారా పేద ప్రజలకు సేవలందించటమే కాక, అనేక ప్రభుత్వ కార్యక్రమాలను నిర్వహిస్తున్న అంగన్వాడీ టీచర్లు, మిని టీచర్లు, హెల్పర్లకు ఎందుకు కనీస వేతనం 26 వేలు యివ్వడం లేదని నున్నా ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. అంగన్వాడిలు డిమాండ్ల సాధన కోసం నిరవధిక సమ్మె చేస్తున్నా ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరించడం సిగ్గుచేటన్నారు. అధికారంలో వున్న టిఆర్ఎస్ పార్టీ ముఖ్యమంత్రి కేసీఆర్ గతంలో చేసిన హామీలు అమలు చేయడంలో మాట తప్పాడని, గృహ లక్ష్మీ పథకానికి ఇంటి నిర్మాణానికి ఐదు లక్షలు ఇస్తానని మాట ఇచ్చాడని, రాష్ట్రంలో 4 లక్షల డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు కట్టిస్తానని




కేవలం 50 వేలు మాత్రమే కట్టించాడని, నిరుద్యోగులకు సంవత్సరానికి లక్ష ఉద్యోగాలు ఇస్తానని ఇచ్చిన హామీని తుంగలో తొక్కాడని, పోడు భూముల సాగు దారులు 11 లక్షల మంది పట్టాదారులు ఉన్నారని, ఇప్పుడు కేవలం నాలుగు లక్షల మంది మాత్రమే అర్హులు అంటున్నాడు. కాంట్రాక్ట్ కార్మికుల్ని రెగ్యులర్ చేయడంలో విఫలం చెందాడు. రాష్ట్రంలో వివిధ ప్రభుత్వ రంగ విభాగాలలో 2 లక్షల పోస్టులు ఖాళీగా ఉన్న వాటిని భర్తీ చేయడం లేదని తెలిపారు. గృహలక్ష్మి పథకానికి అర్హులైన పేదలకు కేంద్రం 5 లక్షలు, రాష్ట్రం 5 లక్షలు యివ్వాలని కోరారు. ఈ నెల 16న ఖమ్మం భక్తరామదాసు కళాక్షేత్రంలో జరిగే తెలంగాణ సాయుధపోరాట వార్షికోత్సవ వారోత్సవ సభకు పార్టీ శ్రేణులంతా హాజరై సభను జయప్రదం చేయవల్సిందిగా కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు యర్రా శ్రీకాంత్, పార్టీ జిల్లా కమిటీ సభ్యులు బండారు రమేష్, ప్రకాష్‌తో పాటు సెంటర్ శాఖా కార్యదర్శులు వీరబాబు, వై.శ్రీనివాసరావు, శివనారాయణ, కళ్యాణం నాగేశ్వరరావు, ఏడునూతల శ్రీనివాసరావు, అశోక్, వాసిరెడ్డి వీరభద్రం, శివారెడ్డి, కొండల్‌రావు పాల్గొన్నారు..

# నేడు ఖమ్మంలో ఎంపీ నామ పర్యటన

## పలు అభివృద్ధి కార్యక్రమాల్లో పాల్గొననున్న నామ



**ఖమ్మం, సెప్టెంబర్ 13(విజయంన్యూస్):**

బీఆర్ఎస్ లోక్ సభా పక్ష నాయకులు, ఖమ్మం పార్లమెంట్ సభ్యులు నామ నాగేశ్వరరావు గురువారం ఖమ్మం నగరంలో ఆర్థిక మంత్రి తన్నీరు హరీష్ రావు, మంత్రి పువ్వాడ అజయ్ కుమార్‌తో కలిసి పర్యటిస్తారని ఖమ్మంలోని ఎంపీ క్యాంప్ కార్యాలయం బుధవారం ఒక ప్రకటనలో తెలిపింది. ప్రభుత్వ వైద్య కళాశాల ప్రారంభోత్సవం కార్యక్రమంతో పాటు మమత మెడికల్ కళాశాలలో జరిగే ఆత్మీయ సమ్మేళనం, మద్దులపల్లిలో నర్సింగ్ కళాశాలకు శంకుస్థాపన తదితర కార్యక్రమాల్లో హరీష్ రావుతో కలసి నామ నాగేశ్వరరావు పాల్గొంటారని ఎంపీ క్యాంప్ కార్యాలయం తెలిపింది.

ఖాళీల వివరాలు :
ఖమ్మం: స్టాఫ్ రిపోర్టర్, ఖమ్మం ఆర్సి ఇన్‌చార్జ్, ఖమ్మం నగరం,కార్పో రేషన్, క్రైమ్, ఎడ్యూకేషన్.
పాలేరు: నేలకొండపల్లి, ఖమ్మం రూరల్.
మధిర: ముదిగొండ, బోనకల్, చింతకాని, మధిర టౌన్, మధిర ఆర్‌సి ఇన్‌చార్జ్.
సత్తుపల్లి: సత్తుపల్లి ఆర్‌సి ఇన్‌చార్జ్. సత్తుపల్లి టౌన్, ఎడ్యూకేషన్ పెనుబల్లి, వేంసూర్, కల్లూర్,
వైరా: వైరా ఆర్‌సి ఇన్‌చార్జ్. వైరా టౌన్,సుజాత నగర్, కొణిజర్ల, కారేపల్లి.
విలేకర్లు కావలెను
www.epaper.vijayamdaily.com
విజయం
అక్షర సమరానికి నాంది
సమాజం, స్థానిక రాజకీయ అంశాలపట్ల కనీసం అవగాహ కలిగి ఉండి చక్కని రాత, ఓర్పు, నేర్పు గల జర్నలిస్టులకు విజయం తెలుగు దిన పత్రిక ఆహ్వానం పలుకుతోంది. ఉమ్మడి ఖమ్మం జిల్లాలో పాత్రికేయులుగా ప్రతిభను చాటేందుకు అసక్తి గల వారు సంప్రదించగలరు.
సంప్రదించాల్సిన నెంబర్: 99129 63565.

# ఉత్తమ పంచాయతీగా రేగుల చెలక







ఖమ్మం, సెప్టెంబర్ 13(విజయంన్యూస్): స్వచ్ఛ సర్వేక్షన్ లో జిల్లా ప్రథమ స్థానంలో నిలిచేలా కృషి చేయాలని జిల్లా కలెక్టర్ వి.పి. గౌతమ్ అన్నారు. బుధవారం నూతన కలెక్టరేట్ సమావేశ మందిరంలో ఉత్తమ ప్రతిభ కనబర్చిన గ్రామ పంచాయతీలకు జిల్లా స్థాయి పురస్కారాలను కలెక్టర్ అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, గ్రామాలను పరిశుభ్రంగా ఉంచడానికి అన్ని చర్యలు తీసుకోవాలని అన్నారు. స్వచ్ఛ సర్వేక్షన్ సర్వేలో ఉత్తమంగా నిలిచిన 15 గ్రామ పంచాయతీల సర్పంచ్, కార్యదర్శులను ఈ సందర్భంగా స్వచ్ఛ సర్వేక్షన్ గ్రామీణ అవార్డ్ ప్రదానం చేసి, శాలువాలతో సత్కరించారు. గ్రామీణ ప్రాంతాల పారిశుధ్య స్థితిని అంచనా వేసే కీలకమైన స్వచ్ఛ భారత్ మిషన్ పారామీటర్లపై వాటి పనితీరు ఆధారంగా ర్యాంకులను కేటాయించడం జరుగుతుందని అన్నారు. జిల్లాలోని రేగులచెలక గ్రామం రాష్ట్ర స్థాయి అవార్డు కు పోటీలో నిలిచిందని ఆయన తెలిపారు. గ్రామాల్లో ఓడిఎఫ్ ప్లస్ మార్గదర్శకాలకు అనుగుణంగా మరుగుదొడ్లు నిర్మించుకోవాలని ఆయన అన్నారు. తడిపోడి చెత్త సక్రమ నిర్వహణ, వాల్ పెయింటింగ్స్, తదితర గ్రామాల్లో అన్ని సౌకర్యాలు, సదుపాయాలు కల్పించి ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దాలని, అందుకనుగుణంగా అధికారులు ప్రత్యేక శ్రద్ధ వహించాలని అన్నారు. చెత్త సేకరణ రోజువారి జరుగుతుందా, రోజు ట్రాక్టర్ తిరుగుతున్నాయా, తడి పొడి చెత్త వేరు చేస్తున్నారా, చెత్త రీసైకిల్ అవుతుందా, డంపింగ్ యార్డ్ ఉపయోగం తడితరాల్లో పురోగతి వుండాలన్నారు. వృధా నీరు నిర్వహణ పకడ్బందీగా చేపట్టాలని, ఇంకుడుగుంతల నిర్మాణం చేయాలని అన్నారు. సర్వే లో స్వచ్ఛ సర్వేక్షన్ లో ఉత్తమంగానిలిచిన గ్రామాలు మరింత స్థాయిలో ముందుకు వెళ్ళడానికి, వారికి కావాల్సిన అదనపు ట్రాక్టర్, వనరుల విషయమై తీర్మానం చేసి సమర్పిస్తే సమకూర్చుటకు చర్యలు తీసుకోనున్నట్లు ఆయన తెలిపారు. జిల్లాలో అంగన్వాడీ కేంద్రాలకు మరుగుదొడ్లు మంజూరు చేసినట్లు, వాటి నిర్మాణం త్వరితగతిన అయ్యేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ అన్నారు. ఈ సందర్భంగా స్వచ్ఛతా హీ సేవా గోడప్రతిని కలెక్టర్ ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ డి. మధుసూదన్ నాయక్, డిఆర్డీఓ విద్యాచందన, జెడ్పి సిఇఓ అప్పారావు, ఎంపిడివోలు, ఎంపిఓలు, గ్రామ పంచాయతీ సర్పంచులు, కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.









# ఎన్నో ఏళ్ల కల..



(మొదటిపేజీ తరువాయి..)

కాళోజీ నారాయణరావు హెల్త్ యూనివర్సిటీ ఆధ్వర్యంలో 2023-24 విద్యా సంవత్సరం నుంచి నేషనల్ మెడికల్ కమిషన్ చట్టం ప్రకారం అనుమతి లభించిన దరిమిలా తరగతుల నిర్వహణకు సిద్ధంగా ఉంది. ఈ విద్యా సంవత్సరం నుండి 100 సీట్లతో తరగతులు ప్రారంభం కానున్నాయి. అడ్మిషన్ల ప్రక్రియ పూర్తయింది. పాత కలెక్టరేట్ భవనాన్ని రెన్నోవేషన్ చేపట్టి, రూ. 8.5 కోట్లతో పరిపాలన, లైబ్రరీ, పరీక్షలు, టీచింగ్ హాళ్లు గా, పాత పౌరసరఫరాల కార్యాలయం, ఇవిఎం గోడౌన్ ను మ్యూజియం, బయో కెమిస్ట్రీ, క్లినికల్ ఫిజియాలజీ, హేమటాలజీ, అంఫిబియా ల్యాబ్‌లు, డిసిక్షన్ హాల్, లెక్చర్ హాళ్లు, పాత




గిరిజనాభివృద్ధి అధికారి కార్యాలయంలో బయో కెమిస్ట్రీ, అనాటమి శాఖల అధికారులు, సిబ్బంది కార్యాలయం, పాత రోడ్డు భవనాల శాఖ కార్యాలయంలో బాలికల హాస్టళ్లుగా తీర్చిదిద్దారు. ల్యాబ్ లకు సంబంధించి పరికరాలు, కళాశాలకు సంబంధించి ఫర్నీచర్, కంప్యూటర్ సామాగ్రి అంతా ఏర్పాటు పూర్తయింది. అంతర్గత రహదారుల నిర్మాణం పూర్తయింది. ప్రభుత్వ వైద్య కళాశాల కు ప్రభుత్వం 6 గురు ప్రొఫెసర్లు, 5 గురు అసోసియేట్ ప్రొఫెసర్లు, 27 మంది అసిస్టెంట్ ప్రొఫెసర్లను కేటాయించగా, వారందరూ విధులందు రిపోర్ట్ చేశారు. ఇప్పటికే కళాశాల నిర్మాణం కొరకు రాష్ట్ర ప్రభుత్వం సుమారు రూ.166కోట్లను మంజూరు చేసింది. ఇప్పటికే ఖమ్మం ఆసుపత్రిలో ఉన్న అధునాతన పరికరాలు, సౌకర్యాల నేపథ్యంలో ఉమ్మడి జిల్లాతో పాటు పొరుగున ఉన్న మహబూబాబాద్, సూర్యాపేట, ఆంధ్రప్రదేశ్ లోని సరిహద్దు జిల్లాల నుంచి కూడా వైద్యం కోసం రోగులు వస్తున్నారని, దీంతో ఖమ్మం మెరుగైన వైద్యానికి కేంద్రంగా ఇప్పటికే గుర్తింపు పొందిందని, వైద్య కళాశాల ప్రారంభం కానున్న నేపథ్యంలో రానున్న రోజుల్లో ఖమ్మం వైద్య రంగానికి హబ్ గా నిలువనుంది.

# పదికి పది సీట్లు గెలిపించాలి

## ఏఐసిసి అబ్జర్వార్ మహమ్మద్ ఆరిఫ్ నసిం ఖాన్
## ఖమ్మంలో కాంగ్రెస్ సత్తా ఏంటో చూపిస్తాం
## మాజీ కేంద్ర మంత్రి రేణుక చౌదరి



(ఖమ్మం ప్రతినిధి-విజయం న్యూస్)

రానున్న అసెంబ్లీ ఎన్నికల్లో పదికి పది స్థానాలు గెలిపించి ఖమ్మంలో కాంగ్రెస్ సత్తా ఏంటో మల్లొకసారి రుజువు చేయాలని ఏఐసీసీ అబ్జర్వర్ , మహారాష్ట్ర మాజీ మంత్రి, మహారాష్ట్ర కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ మహమ్మద్ అరిఫ్ నసిం పిలుపునిచ్చారు. జిల్లా కాంగ్రెస్ కార్యాలయం సంజీవరెడ్డి భవనంలో బుధవారం కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు దుర్గాప్రసాద్ అధ్యక్షతన విలేకర్ల సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా పాల్గొన్న ఆయన మాట్లాడుతూ... ఖమ్మం జిల్లా అగ్ర నేతలు సిఎల్పీ నేత మల్లు భట్టి విక్రమార్క, మాజీ కేంద్రమంత్రి రేణుక చౌదరి, తెలంగాణ రాష్ట్ర ప్రచార కమిటీ కో చైర్మన్ పొంగులేటి శ్రీనివాసరెడ్డిల ఆధ్వర్యంలో రానున్న అసెంబ్లీ ఎన్నికల్లో ఖమ్మం గుమ్మం కాంగ్రెస్దేనని నిరూపించాలని అన్నారు. అంతా కలిసికట్టుగా ఉండి పార్టీని అధికారంలోకి తెచ్చే విధంగా కృషి చేసి ప్రజాస్వామ్య పాలనను ప్రజలకు అందించాల్సిన అవసరం ఎంతైనా ఉందని అన్నారు. గతంలో కాంగ్రెస్ పార్టీలో గెలిచి టిఆర్ఎస్లోకి చేరిన నేతలకు ఈ ఎన్నికల్లో గుణపాఠం తప్పదని హెచ్చరించారు. ఖమ్మం పార్లమెంట్లో ప్రతి నియోజకవర్గం నుండి 8 నుండి 10,000 మంది చొప్పున విజయభేరి సభకు హాజరు కావాలని విజ్ఞప్తి చేశారు. అనంతరం కేంద్ర మాజీ మంత్రి రేణుక చౌదరి మాట్లాడుతూ..కాంగ్రెస్ కార్యనిర్వాహక కమిటీ సమావేశాలు హైదరబాద్ లో నిర్వహించడం చాలా సంతోషంగా ఉందని అన్నారు. కాంగ్రెస్ కు రాబోయేవి అన్ని మంచి రోజులే అని అన్నారు. కేసీఆర్ నియంతృత్వ ప్రభుత్వానికి రోజులు దగ్గర పడ్డాయని విమర్శించారు. వేల ఏకరాల భూముల్ని అమ్ముకున్న కేసిఆర్ కి భారీ మూల్యం చెల్లించుకోవాల్సిన పరిస్థితులు రానున్నాయని అన్నారు. ఆంధ్రలో జగన్ ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేస్తున్నారని ధ్వజమెత్తారు. ఒక సామాజిక వర్గాన్ని టార్గెట్ చేసి పైచాచిక ఆనందం పొందుతున్నాడని విమర్శించారు. విజయమ్మ, షర్మిల దీనిపై నోరు మేదపాలని కోరారు. ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా కాంగ్రెస్ శ్రేణులు 17 న హైదరాబాద్ తుక్కగూడ రాజీవ్ గాంధీ ప్రాంగణంలో జరిగే విజయభేరి సభకు భారీగా తరలివచ్చి సభను విజయవంతం చేయాలని కోరారు. ఈ సమావేశంలో టిపీసీసీ సీనియర్ ఉపాధ్యక్షులు ఓబేదుల్లా కొత్వాల్, నగర కాంగ్రెస్ కమిటి అధ్యక్షులు ఖమ్మం నియోజకవర్గ పిసిసి సభ్యులు మహ్మద్ జావేద్, ఖమ్మం నియోజకవర్గ పి సి సి సభ్యులు జిల్లా ఓబీసీ సెల్ అధ్యక్షులు పుచ్చకాయల వీరభద్రం, ఖమ్మం నియోజకవర్గ ఇంచార్జ్ శివకుమార్, ఓబీసీ సెల్ రాష్ట్ర ఉపాధ్యక్షులు వడ్డెబోయిన నరసింహారావు, జిల్లా సెల్ అధ్యక్షులు బొడ్డు బొందయ్య,నగర కాంగ్రెస్ నాయకులు ముస్తఫా తదితర నాయకులు పాల్గొన్నారు.

# లేఅవుట్ అనుమతులను గడువులోపు పూర్తి చేయాలి



## సమీక్ష సమావేశంలో అధికారులకు అదేశించిన కలెక్టర్

ఖమ్మం సెప్టెంబరు,13(విజయం న్యూస్):

లే-అవుట్ల అనుమతులను నిర్ణీత గడువులోగా, నిబంధనల మేరకు పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ వి.పి. గౌతమ్ అనుబంధ శాఖల అధికారులను ఆదేశించారు. బుధవారం నగరపాలక సంస్థ సమావేశ మందిరంలో నగర పాలక సంస్థ కమీషనర్ ఆదర్శ్ సురభితో కలిసి నిర్వహించిన జిల్లా స్థాయి లే అవుట్ అప్రూవల్ కమిటీ సమావేశంలో ఖమ్మం జిల్లా పరిధిలో లే-అవుట్ ఆమోదం కొరకై అందిన (20) దరఖాస్తులను కమిటీ సమావేశంలో పరిశీలించారు. నిబంధనల మేరకు సమర్పించబడిన (8) దరఖాస్తులను కమిటీ ఆమోదం తెలిపింది. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, జిల్లాలో లే-అవుట్ల ఆమోదం కొరకు రెవెన్యూ, విద్యుత్, ఇర్రిగేషన్, రోడ్లు భవనాల, టౌన్ ప్లానింగ్ తదితర అనుబంధ శాఖల నుండి అనుమతులకై సమర్పించిన దరఖాస్తులను ఆయా శాఖలకు సంబంధించిన అధికారులు క్షేత్రస్థాయి పర్యటనలు చేసి, స్థల పరిశీలన చేసిన మీదట 21 రోజుల లోపు అనుమతులను జారీచేయాలని తదనుగుణంగా జిల్లా స్థాయి కమిటీ సమావేశంలో ఆమోదించడం జరుగుతుందని అన్నారు. గ్రీనరీ కొరకు కేటాయించిన స్థలాన్ని వెంటనే స్వాధీనపర్చుకొని మొక్కలు నాటాలన్నారు. లేఅవుట్ డెవలపర్స్ కూడా నిబంధనల మేరకు చట్టబద్ధంగా సమగ్ర ప్రణాళికబద్ధంగా ల్యాండ్ డెవలప్మెంట్ పనులు చేపట్టాలని కలెక్టర్ తెలిపారు. ఈ సమావేశంలో ఎస్డీసి రాజేశ్వరి, జిల్లా పరిషత్ ముఖ్య కార్యనిర్వాహణ అధికారి వి.వి.అప్పారావు, పంచాయితీరాజ్ ఇ.ఇ కెవికె. శ్రీనివాస్, ఇర్రిగేషన్ ఇఇ వెంకటేశ్వర్లు, వెంకట్రాం, ఏడి సర్వే అండ్ ల్యాండ్ రికార్డ్స్ శ్రీనివాసులు, డిటిసిపిఓ ప్రసాద్, టిపిఓ వికాస్, సత్తుపల్లి మున్సిపల్ కమీషనర్ సుజాత, అధికారులు తదితరులు పాల్గొన్నారు.



## డబుల్ ఓటర్ల జాబితాపై నిగ్గు తేల్చండి:మువ్వా
### - ఖమ్మం ఎన్నికల రిటర్నింగ్ అధికారికి ఫిర్యాదు

(ఖమ్మం-విజయం న్యూస్):

ఖమ్మం నియోజక వర్గ పరిధిలో ఉన్న డబుల్ ఓటర్ల జాబితా పై నిగ్గు తేల్చాలని కోరుతూ ఖమ్మం అసెంబ్లీ ఎన్నికల రిటర్నింగ్ అధికారి, నగర మున్సిపల్ కార్పొరేషన్ కమీషనర్ ఆదర్శ్ సురభి కి కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టో కమిటీ సభ్యులు మువ్వా విజయ బాబు బుధవారం ఫిర్యాదు చేశారు. నియోజక వర్గ వ్యాప్తంగా ఐదు వేల కు పైగా ఓటర్ల పేర్లు రెండు వేర్వేరు పోలింగ్ బూత్ కేంద్రాల్లో నమోదై ఉన్నట్లు తాము గుర్తించామని ఆ వినతి పత్రంలో పేర్కొన్నారు. వారు గుర్తించిన జాబితాను ఎన్నికల అధికారి కి అందచేశారు. ఈ సందర్భంగా మువ్వా మాట్లాడుతూ ఖమ్మం నియోజకవర్గంలో 3320 మంది ఓటర్ల పేర్లు ఇక్కడే ఉన్న రెండు వేర్వేరు పోలింగ్ బూత్ లలో నమోదై ఉండగా పాలేరు, మధిర, వైరా, ఇల్లందు నియోజకవర్గాల పరిధిలో ఉన్న 2083 మంది ఓటర్ల పేర్లు అక్కడ ఉన్న ఇక్కడ ఉన్న పోలింగ్ బూత్ కేంద్రాల్లో ఓటర్లు గా నమోదై ఉన్నాయని తెలిపారు. ఈ నేపథ్యంలో వీటిని పరిశీలించి వాటిని తొలగించాలని ఎన్నికల రిటర్నింగ్ అధికారిని కోరారు. ఈ కార్యక్రమంలో డీసీసీబీ డైరెక్టర్ తుళ్ళూరి బ్రహ్మయ్య, కార్పొరేటర్ మలీదు జగన్, సర్పంచ్ మందడపు తిరుమలరావు తదితరులు పాల్గొన్నారు.

## జర్నలిస్ట్ కుటుంబాన్ని పరామర్శించిన మాజీ మంత్రి తుమ్మల

(ఖమ్మంప్రతినిధి-విజయంన్యూస్)



మాజీ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు పాలేరు నియోజకవర్గం పర్యటనలో భాగంగా బుధవారం కూసుమంచి మండలం రాజుపేట గ్రామానికి ఖమ్మం రూరల్ దిశా విలేఖరి యాస లక్ష్మారెడ్డి తండ్రి అయిన యాస వెంకట్ రెడ్డి ఇటీవలే మృతి చెందగా... వారి దశదిన కర్మ కి హాజరైన చిత్రపటానికి పూలు చల్లి నివాళులర్పించి కుటుంబ సభ్యులను పరామర్శించడం జరిగింది. ఈకార్యక్రమంలో జిల్లా నాయకులు సాదు రమేష్ రెడ్డి జొన్నలగడ్డ రవికుమార్, మాజీ మండల పార్టీ అధ్యక్షులు బొల్లంపల్లి సుధాకర్ రెడ్డి, మాజీ ఎంపీపీ %డ%సీడీసీ చైర్మన్ జూకూరి గోపాలరావు, తమ్మినేని నవీన్, రేలా వెంకటరెడ్డి, బానోతు బాలు, జంగం భాస్కర్, యాస సత్యనారాయణ రెడ్డి తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## పబ్లిసిటీ అండ్ బ్రాండింగ్ కమిటీ చైర్మన్గా పొంగులేటి

(ఖమ్మం-విజయంన్యూస్):



ఈ నెల 16,17,18వ తేదీల్లో హైదరాబాద్లో జరుగనున్న సీడబ్ల్యూసీ సమావేశాలు, విజయభేరి బహిరంగ సభ ఉన్న నేపథ్యంలో టీపీసీసీ పలు కమిటీలు ప్రకటించింది. వీటిలో పబ్లిసిటీ అండ్ బ్రాండింగ్ కమిటీ చైర్మన్ గా పొంగులేటిని నియమించారు. ఈ మేరకు టీపీసీసీ వర్కింగ్ ప్రెసిండెంట్ బి. మహేష్ కుమార్ గౌడ్ బుధవారం ఉత్తర్వులు జారీ చేశారు. పొంగులేటి చైర్మన్గా, మరో తొమ్మిది మంది కన్వీనర్లు గా, మరో ముగ్గురు సభ్యులుగా మొత్తం 13 మంది ఈ కమిటీ లో ఉన్నారు. ఈ సందర్భంగా పొంగులేటి మాట్లాడుతూ తనను ఈ కమిటీలో చైర్మన్ గా నియమించినందుకు టీపీసీసీ ప్రెసిడెంట్ రేవంత్ రెడ్డికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

# విజయభేరి సభకు భారీగా తరలి రండీ

## ఏఐసీసీ ఖమ్మం పార్లమెంట్ అబ్జర్వర్ మహమ్మద్ ఆరీఫ్ నసీంఖాన్

## నగర కాంగ్రెస్ ఆధ్వర్యంలో ఖమ్మం నియోజకవర్గ స్థాయి సన్నాహక సమావేశం

**(ఖమ్మంప్రతినిధి-విజయంన్యూస్)**

ఈ నెల 17న హైదరాబాద్ తుక్కగుడ రాజీవ్ గాంధీ ప్రాంగణంలో నిర్వహించనున్న విజయభేరి సభ విజయవంతానికై జిల్లా కాంగ్రెస్ కార్యాలయంలో నగర కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు మహ్మద్ జావిద్ అధ్యక్షతన నగర కాంగ్రెస్ కమిటీ సన్నాహక సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా ఏఐసీసీ అబ్జర్వర్, మహారాష్ట్ర కాంగ్రెస్ వర్కింగ్ కమిటీ అధ్యక్షులు మహమ్మద్ ఆరిఫ్ నసీంఖాన్, కేంద్ర మాజీ మంత్రి రేణుక చౌదరి, జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గాప్రసాద్ లు హాజరయ్యారు. ముందుగా నగర కాంగ్రెస్ అధ్యక్షులు మహమ్మద్ జావిద్ మాట్లాడుతూ... ఖమ్మం నియోజకవర్గం నుండి అత్యధికమంది విజయభేరి సభకు హాజరు కావాలని కార్యకర్తలకు సూచించారు. తెలంగాణ



రాష్ట్రాన్ని ఏర్పాటు చేసిన సోనియమ్మ తెలంగాణకు రావడం అదృష్టంగా భావిస్తున్నట్టు తెలిపారు. ఖమ్మం నగర కాంగ్రెస్ తరపున సోనియమ్మకు ఘన స్వాగతం పలకాలని నగర మాజీ, ప్రస్తుత కార్పొరేటర్ లను, డివిజన్ అధ్యక్షులకు పిలుపునిచ్చారు. అనంతరం మహమ్మద్ ఆరిఫ్ నసీంఖాన్ మాట్లాడుతూ.... రాబోవు అసెంబ్లీ, పార్లమెంట్ ఎలక్షన్లో కాంగ్రెస్ జెండా ఎగరడం ఖాయమని యావత్ దేశం రాహుల్ గాంధీ నాయకత్వాన్ని కోరుకుంటుందని స్పష్టం చేశారు. అనంతరం కేంద్ర మాజీ మంత్రివర్యులు రేణుక చౌదరి మాట్లాడుతూ.... ఉమ్మడి ఖమ్మం జిల్లా వ్యాప్తంగా 8 నుండి పదివేల మంది జనాభాతో విజయభేరి సభకు హాజరుకావాలని కోరారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల ప్రజా వ్యతిరేక విధానాలకు చరమగీతం పాడదామని తెలిపారు. జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గాప్రసాద్ మాట్లాడుతూ...విజయ భేరి సభకు అన్ని మండలాల, బ్లాక్ అధ్యక్షులు భారీగా తరలిరావాలని, తెలంగాణ ఇచ్చిన సోనియామ్మకు కృతజ్ఞతగా ఉండాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో 2వ డివిజన్ కార్పొరేటర్లు మలిదు వెంకటేశ్వర్లు, లాకావత్ సైదులు, కొప్పెర ఉపేందర్, దుద్దుకురి వెంకటేశ్వర్లు, మలిధు జగన్, బీసి సెల్ జిల్లా అద్యక్షులు పుచ్చకాయల వీరభద్ర%శీ% , మాజీ మార్కెట్ చైర్మన్ మనుకొండ రాధ కిషోర్, చోటే బాబా, వడ్డే బోయిన నరసింహారావు, మాజీ డిసిసిబి చైర్మన్ మువ్వా విజయబాబు, సోషల్ మీడియా కో ఆర్డినేటర్ ఏలూరి రవికుమార్, కిసాన్ కాంగ్రెస్ జిల్లా ఉపా అధ్యక్షుడు కొంటే ముక్కుల నాగేశ్వరావు, రఘునాథ పాలెం మండల అధ్యక్షులు భూక్యా బాలాజీ తదితరులు పాల్గొన్నారు.

# ఆటో కార్మికులకు అండగా ఉంటా: వైరా నియోజకవర్గం బీఆర్ఎస్ అభ్యర్ధి బాణోత్ మదన్ లాల్

**(వైరా-విజయం న్యూస్)**

ఆటో కార్మికులకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అండగా ఉంటుందని వైరా బిఆర్ఎస్ పార్టీ అభ్యర్ధి బాణోత్ మదన్ లాల్ అన్నారు. బుధవారం వైరాలో మదన్ లాల్ క్యాంప్ కార్యాలయంలో వనమా చిన్ని ఆధ్వర్యంలో జరిగిన ఆటో కార్మికుల ముఖాముఖి సమావేశంలో భాణోత్ మదన్ లాల్ పాల్గొన్నారు.. ఈ సందర్భంగా వైరా బి ఆర్ ఎస్ మండల పట్టణ అధ్యక్షులు బాణాల వెంకటేశ్వరరావు, మద్దెల రవి అధ్యక్షతన జరిగిన సమీక్ష సమావేశంలో బాణోత్ మదన్ లాల్ ఆటో కార్మికుల సమస్యలను అడిగి తెలుసుకున్న అనంతరం మాట్లాడుతూ వైరాలోని ఆటో కార్మికులకు ఎప్పుడు అండగా ఉంటానని ఆటో కార్మికులు ఆటోలో పెట్టుకునేందుకు స్థల ఏర్పాటుకు కృషి చేస్తానని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం కార్మికులకు అండగా ఉంటుందని అన్నారు, ఎన్నో సంక్షేమ పథకాలను ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రవేశపెట్టి తెలంగాణ రాష్ట్రాన్ని దేశానికి ఆదర్శంగా చూపించిన నాయకుడు ముఖ్యమంత్రి కేసీఆర్ అన్నారు. మనందరం కలిసికట్టుగా ఉండి సమస్యలను పరిష్కంచుకుందామని



బీఆర్ఎస్ పార్టీ గెలుపు కోసం ప్రతి ఒక్కరు కృషి చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మాదినేని దుర్గాప్రసాద్ ,కొత్తా వెంకటేశ్వరరావు, దొంతేబోయన వెంకటేశ్వరరావు, మేదరమెట్ల రాము, డాక్టర్ పెరూమళ్ళ కృష్ణామూర్తి ,కొమ్మినేని శ్రీనివాసరావు ,హనుమకొండ రమేష్ ,ఇరుపార్శపు భాస్కరరావు, మరికంటి శివ ,ఏందనూరి శ్రీనివాసరావు, మూల దురా ్గప్రసాద్,అదురి ప్రేమ్,సాదం రామారావు, చల్లా మోహనరావు ,వజినేపెల్లి చక్రవర్తి, దొంతేబోయన గోపి,బోస్, నల్లబోలు వెంకటరెడ్డి, తన్నీరు నాగేశ్వరావు ,పుప్పాల అనంతరామయ్య, రంగా సత్యనారాయణ, మాదినేని లక్ష్మణ్, వల్లెపు రాము, బత్తుల వెంకటేష్ ,బత్తుల లింగారావు ,అయనల కనకరత్నం, తోటకూర వీరబాబు,సరిపుడి కోటేశ్వరరావు, బత్తుల రామకృష్ణ ,యంద్రతి గోపాలరావు,ప్రవీణ్ ఆటో కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

# రౌండ్ టేబుల్ సమావేశంలో పాల్గొన్న నాగా సీతారాములు



**(కొత్తగూడెం-విజయంన్యూస్)**

హైదరాబాద్ నాంపల్లి లోని సెంట్రల్ కోర్ట్ హొటల్ లో జరిగిన బీసీ కమిటీ సమావేశంలో టీపీసీసీ బీసీ డిక్లరేషన్లో పొందు పరచవలసిన అంశాలపైన కమిటీ సభ్యులు చెప్పిన విషయలపై చర్చించడం జరిగింది. ఓబీసీ డిక్లరేషన్ కమిటీ చైర్మన్ పొన్నం ప్రభాకర్ ఆధ్వర్యంలో జరిగిన సమావేశానికి ఓబీసీ నేషనల్ కోఆర్డినేటర్ కత్తి వెంకట్ స్వామి అధ్యక్షత వహించగా మాజీ పీసీసీ అధ్యక్షులు పొన్నాల లక్ష్మయ్య, ఓబిసి స్టేట్ ప్రెసిడెంట్ శ్రీకాంత్ గౌడ్, ప్రొఫెసర్ ప్రభంజన్ యాదవ్, మురళీమోహన్, అసిస్టెంట్ ప్రొఫెసర్ శేషు, బీసీ సమాజ్ జనరల్ సెక్రటరీ సూర్యారావు మరియు బీసీ డిక్లరేషన్ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

### అర్హులైన యాదవులకు 10 అసెంబ్లీ సీట్లు ఇవ్వాలి : నాగా సీతారాములు

కాంగ్రెస్ పార్టీకి కట్టుబడి పనిచేస్తున్న అర్హులైన యాదవులకు 10 అసెంబ్లీ సీట్లు ఇవ్వాలని ఓబీసీ నేషనల్ కోఆర్డినేటర్ కత్తి వెంకట్ స్వామికి మెమోరాండం ఇచ్చి సన్మానం చేశారు. సన్మానం చేసిన యాదవ్ నాయకుల్లో అఖిల భారత యాదవ్ నేషనల్ జనరల్ సెక్రటరీ ఆర్ లక్ష్మణ్ యాదవ్, మహబూబబాద్ ఓబీసీ జిల్లా అధ్యక్షులు వీరన్న యాదవ్, యాదవ విద్యావంతుల వేదిక జనరల్ సెక్రటరీ అచ్యుత యాదవ్ ఉన్నారు.



# ఏన్కూరులో అవయువ దాన ప్రతిజ్ఞ

**ఏన్కూరు, సెప్టెంబర్ 13(విజయం న్యూస్):**

బుధవారం ప్రభుత్వ ఆసుపత్రిలో డాక్టర్ భూక్యా రాములు ఆధ్వర్యంలో అవయవ దాన ప్రతిజ్ఞ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులు బిజెపి మండల అధ్యక్షుడు నల్లబోతుల రమేష్,ఎంపీపీ ఆరేం వరలక్ష్మి,గ్రామ సర్పంచ్ చిర్రా రుక్మిణి, రాష్ట్ర కౌన్సిలర్ సభ్యుడు కొవ్వూరు నాగేశ్వరరావు, జిల్లా కిసాన్ మోర్చా కార్యదర్శి నరకుల్ల వెంకటేశ్వరరావు, కిసాన్ మోర్చ మండల అధ్యక్షుడు బొల్లి వెంకటేశ్వర్లు, జిల్లా గిరిజన మోర్చ కార్యవర్గ సభ్యుడు ఈసం రమేష్, ఎస్టీ సెల్ అధ్యక్షులు రెంటపల్లి నారాయణ, జనరల్ సెక్రటరీ శశి కిరణ్, నాయకులు వజీనేపల్లి దర్గయ్య హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మరణాంతరం అవసరమైన వ్యక్తులకు అవయవాలు లేదా కణజాలాలను దానం చేస్తానని ప్రతిజ్ఞ చేశారు. దేశంలో అవయవ మార్పిడికి అవసరమైన అవయవాల కణజాలాల కొరత కారణంగా అనేకమంది రోగులు బాధ పడుతున్నందున, ప్రతి ఒక్కరు తమ కుటుంబ సభ్యులను, స్నేహితులను, ఇతర పౌరులను, అవయవ దానం చేసేలా ప్రోత్సహించాలని ప్రతిజ్ఞ చేశారు. ప్రతి భారత పౌరుడు కూడా దీనిలో భాగస్వాములు కావాలని కోరారు.



# ప్రభుత్వ వైద్యకళాశాలను పరిశీలించిన కలెక్టర్

**అధికారులకు పలు సూచనలు, సలహాలను అందించిన కలెక్టర్**

**ఖమ్మం, సెప్టెంబర్ 13(విజయంన్యూస్):**

రాష్ట్ర మంత్రులచే ప్రభుత్వ వైద్య కళాశాల ప్రారంభోత్సవం, నర్సింగ్ కళాశాల శంఖుస్థాపన ఏర్పాట్లను జిల్లా కలెక్టర్ వి.పి. గౌతమ్ బుధవారం క్షేత్ర స్థాయిలో పరిశీలించారు. ప్రభుత్వ వైద్య కళాశాలలో మంత్రుల ప్రవేశం, కళాశాల పరిశీలనలపై సూచనలు చేశారు. మద్దులపల్లిలో నర్సింగ్ కళాశాల స్థలాన్ని పరిశీలించారు. నర్సింగ్ కళాశాలకు 5 ఎకరాలు కేటాయించినట్లు, రూ. 25 కోట్ల అంచనా వ్యయంతో భవన నిర్మాణం చేపట్టనున్నట్లు ఆయన తెలిపారు. మంత్రుల పర్యటనకు అన్ని పనులు పూర్తి చేసుకొని సిద్ధంగా ఉండాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. అనంతరం యూత్ ట్రైనింగ్ సెంటర్ లో నర్సింగ్ కళాశాల తాత్కాలిక నిర్వహణకు భవనాన్ని పరిశీలించారు. కలెక్టర్ పర్యటన సందర్భంగా ఐటిడిఎ పీవో ప్రతీక్ జైన్, వైద్య కళాశాల ప్రిన్సిపాల్ డా. ఎస్. రాజేశ్వరరావు, ఖమ్మం ఆర్డీవో జి. గణేష్, నర్సింగ్ కళాశాల ప్రిన్సిపాల్ రత్నకుమారి, టీఎస్ఎంఐడిసి ఇఇ ఉమామహేశ్వరరావు, డిఇ శ్రీనివాస్, ఖమ్మం రూరల్ తహసీల్దార్ రామకృష్ణ, కార్పొరేటర్ కర్నాటి కృష్ణ, అధికారులు తదితరులు ఉన్నారు.